సమావేశంలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఎంపీపీ,ఎంపీడీవోలు

కరెంట్ కోతలపై ప్రజల్లో వేరే టాక్

● విద్యుత్ అధికారులు ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదు ● కేసీఆర్ ప్రభుత్వంలో నిరంతర విద్యుత్ సరఫరా ● మండల సమావేశంలో కాంగ్రెస్ సభ్యులు అసంతృప్తి ● అధికారులు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 7 : కరెంట్ కోతలపై ప్రజల్లో వేరే టాక్ వస్తున్నదని, సమస్యలు ఉన్నాయని ఫోన్లు చేస్తే విద్యుత్ అధికారులు లిఫ్ట్ చేయడం లేదని కాంగ్రెస్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిమ్మాజిపేట, పోతిరెడ్డిపల్లి ఎంపీటీసీలు లీలావతి, తిరుపతయ్య మాట్లాడుతూ కరెంట్ కోతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో సరఫరాలో కోతలు ఉండేవి కావని పరోక్షంగా ప్రస్తావించారు. సాయింత్రం కరెంట్ పోతుందని, హైటెన్షన్ లైన్ కింద షాక్ వస్తుందని ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతు బంధుపై పలువురు సభ్యులు ఏవో కమల్‌ను నిలదీశారు. మూడెకరాల వరకు పెట్టుబడి సాయం అందిందని ఆయన చెప్పగానే.. సభ్యులు అడ్డుకొని ఎకరా వరకే కొందరు రైతులుకు డబ్బులు వచ్చాయని తెలిపారు. మిగిలిన వారికి ఎప్పుడేస్తారని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారు ల పాలన వచ్చిందని, అభివృద్ధి పనుల విషయంలో ఎంపీటీసీ సలహాలు తీసుకోవాలని పలువురు ఎంపీటీసీలు కోరారు. కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఎంపీటీసీలను సమన్వయం చేసుకుని పనులు చేయాలన్నారు. హనుమాన్‌తండా కార్యదర్శి తీరుపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకుంటే సరెండర్ చేస్తానని హెచ్చరించారు. అంతకుముందు రైతువేదికలో మాజీ సీఎం కేసీఆర్ ఫొటో ఉండడంపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయగా.. ఫొటోను కప్పేయడంతో సమావేశం కొనసాగింది.

సమస్యలను పరిష్కరించాలి :

అధికారులు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి.. ప్రజా సమస్యలను పరిష్కరించాలి.. పనిచేసే అధికారులను గౌరవిస్తా.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించను.. చర్యలు తీవ్రంగా ఉంటాయని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్‌రెడ్డి స్పష్టం చేశారు. తిమ్మాజిపేటలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. పనితీరు సక్రమంగా లేని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఉపాధ్యాయుల కొరతపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంఈవో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం సమావేశానికి మొదటిసారి హాజరైన ఎమ్మెల్యేను సన్మానించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, ఏడీఏ రమేశ్ బాబు, ఎంపీడీవో కరుణశ్రీ, తాసీల్దార్ మోహన్, ఎంపీవో బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మర్రి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తాడూరు, ఫిబ్రవరి 7 : మండలంలోని భలాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా బుధవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యార రమేశ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

న్యాయసేవలందించడం అభినందనీయం

● అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్/ కొల్లాపూర్, ఫిబ్రవరి 7: ప్రజలకు న్యాయపరమైన సేవలందించడం అభినందనీయమని అదనపు ఎస్పీ రామేశ్వర్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏఎస్పీని రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్ , సుప్రీమ్‌కోర్టు న్యాయవాది, రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది డీఎల్.పాండు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్పీకి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

ఏఎస్పీని కలిసిన హైకోర్టు న్యాయవాది డీఎల్.పాండు

నవోదయ ప్రవేశపరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 7: వట్టెంలోని నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈనెల 10న నిర్వహించనున్న ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ తెలిపారు. బుధవారం నవోదయ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహణపై సూపరింటెండెంట్లు, కేంద్రం పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,11 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం సీబీఎస్ ఈ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష కోసం నాగర్‌కర్నూల్, బిజినేపల్లి, నవోదయ పాఠశాలలో మొత్తం 13 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,745 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఆల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరీక్ష నిర్వాహకులు భాస్కరాచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319433-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

12న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

● కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7: ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య, విద్యా శాఖ అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, విద్యా, సంక్షేమ శాఖల అధికారులతో జాతీయ నులిపురుగుల నిర్మూలన, పల్స్ పోలియోపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 1 నుంచి 19 ఏండ్లలోపు వారు 2,08,115మంది విద్యార్థులు ఉన్నారని వారందరికీ అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు వేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేట్, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మాత్రలు అందించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మార్చి 3వ తేదీ నుంచి 5 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలో 0-5 వయస్సు ఉన్న 88 వేల మంది పిల్లలకు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. సూపర్‌వైజర్లు, అం గన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు హైరిస్క్ ప్రాంతాలైన ఇటుక బట్టీలు, చేపలు పట్టే ప్రాంతాల్లో పిల్లలు తప్పిపోకుండా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ రవినాయక్, ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారులు వెంకటదాసు, డాక్టర్ తారాసింగ్, భీమానాయక్, డీపీవో కృష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్, ప్రైవేట్ పాఠశాలల కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 7 : చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పథకంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం ద్వారా విశ్వకర్మ, దోబీ, నాయీబ్రాహ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేర, మేదరి, ఉప్పరి, మోచి మొదలగు చేతి వృత్తులపై జీవిస్తున్న వారికి సర్టిఫికెట్, ఐడి కార్డుతో పాటు పారిశ్రామిక పనిముట్లు, కొనుగోలు కోసం రూ.15వేల ఆర్థిక సాయాన్ని అందిస్తారని తెలిపారు. ఐదు శాతం వడ్డీకే మూడు లక్షల ఎంటర్ ప్రైజెస్ డెవలప్‌మెంట్ లోన్ రెండు విడతలుగా అందజేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు అర్హులని పేర్కొన్నారు. చేతి, కుల వృత్తిదారులకు ఈ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్మెస్ ఎంఈ శ్రీనివాసరావు, ఇండస్ట్రీస్ జీఎం రవి కిరణ్, జెడ్పి సీఈవో ఉషా, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే, కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శివ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో అసమానతలు తొలగిపోవాలి

డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

● ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7: మహనీయుల స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలు తొలగిపోయేలా ప్రజా సంఘాలు కృషి చేయాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. బుధవారం కేవీపీఎస్ డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో ప్రజల్లో సామాజిక చైతన్యం, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాశన్న, అశోక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7: ప్రభుత్వం ప్రకటించిన పెండింగ్ ఈచలాన్ రాయితీ ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పెండింగ్ చలాన్ రాయితీని ఈనెల 15వ తేదీ వరకు పొడిగించిందన్నారు. వాహనదారులు ఆన్‌లైన్ ద్వారా పెండింగ్ చలాన్ చెల్లించాలన్నారు. ద్విచక్ర వాహనదారులకు 80 శాతం, ఆర్టీసీ బస్సులు, ఆటోలకు 90 శాతం, నాలుగు చక్రాల వాహనాలు, లారీలకు, భారీ వాహనదాలకు 60 శాతం రాయితీ ఉంటుందన్నారు. పెండింగ్ చలాన్లు ఈనెల 15వ తేదీలోగా చెల్లించకపోతే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

కాల్వపనులు త్వరగా పూర్తిచేయాలి

● కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 7 : కాంట్రాక్టర్లు కాల్వల పనులు త్వరగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం సూచించారు. బుధవారం పట్టణంలో శివాలయం వద్ద నూతనంగా చేపడుతున్న మురుగుకాల్వ పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరగా, నాణ్యతగా చేపట్టాలని సూచించారు. అదే విధంగా గాంధీనగర్‌లో చెత్తతో పేరుకుపోయిన పెద్ద మురుగుకాల్వ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, ఏఈ శివ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులుండొద్దు

కల్వకుర్తి, ఫిబ్రవరి 7 : పట్టణంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో తాగునీటి సరఫరా సిబ్బందితో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. తాగునీటి పైప్‌లైన్‌లకు లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకోవాలన్నారు. అనంతరం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, వైస్ చైర్మన్ షాహెద్, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షప్యాడ్లు పంపిణీ

కల్వకుర్తి, ఫిబ్రవరి 7 : పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9,10 వ తరగతి విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్లను మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం పంపిణీ చేశారు. పాఠశాలకు రూ.40 వేలు విలువచేసే కుర్చీలు, పారిశుధ్య సిబ్బందికి రూ.35 వేలు ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు

కల్వకుర్తిలో మురుగుకాల్వను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి

ఆత్మీయ సమ్మేళనంలో నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

● ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్

కొల్లాపూర్, ఫిబ్రవరి 7: సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం మత్స్యకారుల సంఘం, ముదిరాజ్ ఉద్యోగుల సాంస్కృతిక సమాఖ్య నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాగా ఈ సమావేశానికి మంత్రి హాజరు కాలేదు. సంఘం అధ్యక్షుడు జూపల్లి రవీందర్ అధ్యక్షతన మాట్లాడారు. తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టన్న చిత్ర పటాలకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీఏకు మార్చే వరకు సమష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవాది పాండు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం అయ్యేవరకు ముదిరాజులు కలిసికట్టుగా పోరాటాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా పెంట్లవెల్లికి చెందిన హైకోర్టు న్యాయవాది పాండును సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీవీ యాంకర్ బిత్తిరి సత్తికి మహిళా కళాకారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకబోయి రమణ, జాతీయ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భూపతి, మహిళ అధ్యక్షురాలు రమాదేవి, కోట్ల నీరజ, గౌరవ అధ్యక్షుడు ఆనంద మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ భయ్యా వెంకటస్వామి, పీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

● శ్రీశైలం ఈవో పెద్దిరాజు

శ్రీశైలం, ఫిబ్రవరి 7 : శ్రీశైల మహా క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈవో పెద్దిరాజు అధికారులకు సూచించారు. బుధవారం క్షేత్ర పరిధిలోని వివిధ ప్రాంతాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానంగా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సరఫరా, విద్యుద్దీకరణ, తాత్కాలిక శౌచాలయాలు, పాతాళగంగలో స్నాన ఘట్టాల పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణకు వచ్చే జిల్లా యంత్రాంగానికి అవసరమైన వసతి ఏర్పాట్లు చేయాలన్నారు. మార్చి 1 నుంచి 11 వరకు జరిగే బ్రహ్మోత్సవాల నిర్వహణకు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, ఇన్‌స్పెక్టర్ ప్రసిద్ధరావు, ఎస్సై లక్ష్మణరావు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఈవో పెద్దిరాజు

శ్రీశైలంలో బీహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

అచ్చంపేట, శ్రీశైలం, ఫిబ్రవరి 7 : శ్రీశైల క్షేత్రాన్ని బీఆర్ఎస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి చేరుకున్న వారు బుధవారం ఉదయం మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణతోపాటు 17 మంది ఎమ్మెల్యేలకు వేదపండితులు తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. వారి వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

అచ్చంపేట మండలం పుల్జాల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, బీహార్ ఎమ్మెల్యేల బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీహార్ ఎమ్మెల్యేలు స్థానికులతో అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

కోసా ప్రధాన కార్యదర్శిగా శశికాంత్ వాల్మీకి

శశికాంత్ వాల్మీకి

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 7: కొల్లాపూర్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ (కోసా)కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌర వాధ్యక్షుడిగా ఎక్సైజ్, పర్యాట క శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్య సలహాదారులుగా ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్ వి.రాంగోపాల్‌రావు, సలహాదారులుగా రిటైర్డ్ డీఆర్వో మధన్‌మోహన్‌రావు, అధ్యక్షుడిగా సీఐ జగదీశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీసాయిమేధ కోచింగ్ సెంటర్ కోఠి డైరెక్టర్ శశికాంత్ వాల్మీకి, కోశాధికారిగా శ్రీకాంత్‌తో పాటు కమిటీ సభ్యులుగా మరికొందరిని ఎన్నుకున్నారు.

నర్సరీలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 7: మండలంలోని కుడికిళ్ల గ్రామంలో ని నర్సరీలను బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ కుమార్ తాసీల్దార్ శ్రీకాంత్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను వారు పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంలను పరిశీలించారు.

సీఐగా బాధ్యతలు స్వీకరణ

వెల్దండ, ఫిబ్రవరి 7 : సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. నాగర్‌కర్నూల్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి బదిలీపై వెల్దండకు రాగా ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న సోమనర్సయ్య కోస్గికి బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించిన సోమనర్సయ్య అభినందించారు. ఎస్సైలు నూతన సీఐకి బోకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు రవి, రాజశేఖర్ ఉన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7: శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు తమకు సహకరించాలని సీఐ కనకయ్య అన్నారు. బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్‌లపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, గంజాయి, డ్రగ్స్ విషయంలో ఎలాంటి సమాచారం ఉన్నా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

గొర్రెల అపహరణ

వెల్దండ, ఫిబ్రవరి 7 : మండలంలోని కొట్ర గ్రామంలో బాలస్వామికి చెందిన 10 గొర్రెలు, ఒక పొటేలు చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపారు. ఇంటిఎదుట ఉన్న పాకలో రోజూలాగే గొర్రెలు, పొటేళ్లను కట్టారు. బుధవారం ఉదయం లేచి చూసేసరికి మాయమయ్యాయని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో 18 ఇండ్లలో చోరీ జరిగింది. అది మరువకముందే మళ్లీ గొర్రెలు అపహరించడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 7 : కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో పేకాట రాయళ్లను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ మార్కెట్‌లో పలువురు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారినుంచి రూ.4,260లను సీజ్ చేసి వారిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

21 వరకు ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు చెల్లించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 7 : ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్ష ఫీజు ఈ నెల 12 నుంచి 21వరకు చెల్లించాలని జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ నాగరాజు బుధవారం ప్రకటనలో తెలిపారు. టెన్త్ ఒక సబ్జెక్టుకు రూ. 100, ఇంటర్ ఒక సబ్జెక్టుకు రూ.150 చెల్లించాలని పేర్కొన్నారు. రూ.25అపరాధ రుసుముతో ఈ నెల 27వరకు, రూ.50 రుసుముతో మార్చి 4వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఉర్సు

కల్వకుర్తి, ఫిబ్రవరి 7 : మత సామరస్యానికి ప్రతీక ఉర్సు జాతరలని తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. బుధవారం మండలంలోని జీడిపల్లిలో నిర్వహిస్తున్న ఉర్సుజాతరలో ఆయన పాల్గొని దర్గా వద్ద చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా దర్గాకు పై కప్పు వేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్, బీఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ శంకర్‌నాయక్, కృష్ణయ్య, ఖాజా పాల్గొన్నారు.

ఉర్సులో పాల్గొన్న ఎమ్మెల్యే..

జీడిపల్లి ఉర్సు ఉత్సవంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బందేనవాజ్ ఉర్సు ప్రారంభం..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 7 : మండలంలోని జీడిపల్లి గ్రామంలో హజ్రత్‌ఖాజా బందేనావాజ్ 63వ ఉర్సు ఉత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటిరోజు మంగళవారం రాత్రి రాచాలపల్లి, వెంకటాపూర్, ఎల్లికట్ట, జీడిపల్లి, రేవల్లి, మార్చాల, కుర్మిద్ద, మాధారం, సిర్సవాడ గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున గంధోత్సవం నిర్వహించారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

లింగాల, ఫిబ్రవరి 7: పంచాయతీల్లో నెలకొన్న పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రత్యేకాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం ప్రత్యేక పారిశుధ్య పనుల్లో భాగంగా మండలంలోని అప్పాయిపల్లి పంచాయతీల్లోని కాలనీల్లో ఆయన పర్యటించి పరిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మురుగు కాల్వలను ఎప్పట్టికప్పుడు శ